

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

బుధవారం 15, అక్టోబర్ 2025 పేజీలు - 8


### వానాకాలం ధాన్యం కొనుగోలు చేయడంలో

## మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వానాకాలం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వానాకలం ధాన్యం కొనుగోలులో రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మిల్లులకు పంపించే విధంగా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాణ్యత ప్రమాణాల విషయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అన్ని మండలాలలో అందుబాటులో ఉండి రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే తక్షణమే మిల్లులకు పంపించే విధంగా చూడాలని, మిల్లర్లు తక్షణమే మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ట్రాన్స్‌పోర్టర్లు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హమాలీల సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు లో భాగంగా రైస్ మిల్లర్లు 5 రోజుల్లో బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని కోరారు. మిల్లర్లకు సంబంధించిన సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం మద్దతు ధరపై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం తరఫున ప్రజల ఆరోగ్య సంక్షేమానికై ఎక్స్ రే యంత్రాన్ని అందించడం పట్ల జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లను అభినందించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, అలాగే మిల్లుల వద్ద రైతుల నుండి కమిషన్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని రైతులు తీసుకురావాలని, ఆ విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులతో కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు శ్రీనివాస్, నారాయణ, భద్రాద్రి, యాదగిరి, తదితరులు మాట్లాడుతూ పూర్తి నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను ప్రభుత్వం ద్వారా వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని, గోదాముల్లో బియ్యం నిల్వ ఉంచేందుకు కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, మిల్లర్ల ప్రతినిధులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా సిబ్బంది కషి చేయాలి



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ రెసిడెన్షియల్ , కేజీబివి పాఠశాల, కళాశాలల్లో తనిఖీలు చేసే సమయంలో ఎవరైనా విధుల్లో లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ హెచ్చరించారు. పది, ఇంటర్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో 70 శాతానికి పైగా మార్కులు సాధించేలా సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంలోని విసి హాల్‌లో సంక్షేమ అధికారులు, విద్యాశాఖ, కేజీబివి ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కేజీబివిలల్లో అవసరం ఉన్న చోట తాగునీరు, మరుగుదొడ్లు, ట్యాప్స్, సీలింగ్ ఫ్యాన్స్, లైట్స్‌కు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.విద్యార్థులకి మెరుగైన సౌకర్యాలు కల్పించి ఆరోగ్యం బాగుండేలా చూసి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ సంక్షేమ శాఖఅధికారులు శంకర్, దయానందరాణి, నరసింహరావు, శ్రీనివాస్‌నాయక్, డిడబ్ల్యూవో నర్సింహరావు, డీఈవో అశోక్, జీసీడీవో పూలన్, టీజీఈడబ్ల్యూఐసీడీఈ రమేష్, డీసీవోలు, కేజీబివి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అస్తవ్యస్థంగా మారిన పారిశుద్ధ్యం

- పేరుకపోతున్న చెత్త కుప్పలు పట్టించుకోని అధికారులు
- రోగాల భారిన పడుతున్న ప్రజలు
- ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకునేవారు కరువు



వివరాలు 3లో

## ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ నరసింహ

### జిల్లాలోని వచ్చిపోయే అన్ని మార్గాల్లో తనిఖీలు

### ఏకకాలంలో పోలీసు నాఖాబంది



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం లక్ష్యంగా జిల్లాలోని అన్ని చోట్ల నాఖాబంది నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో నాఖాబంది చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూర్యాపేట మండలంలోని టేకుమట్ల జాతీయ రహదారిపై, చివ్వెంల మండలంలోని బీబిగూడెం గ్రామ శివారులో జాతీయ రహదారిపై నాఖాబందిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాఖాబందితో అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు గుర్తించవచ్చు న్నారు. అంతేకాకుండా రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా చేసే వారి కదలికలు, పశువుల అక్రమ రవాణా, నిషేధిక పదార్థాల అక్రమ రవాణా, జిల్లా, అంతర్రాష్ట నేరస్తుల కదలికలు గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నేరాలను అదుపుచేసేందుకు నాఖాబంది నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ని అన్ని చోట్ల ఏకకాలంలో నాఖాబంది చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్‌బీ సీఐ రామారావు, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు శ్రీకాంత్, బాలునాయక్, గోపికష్ణ పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో కార్తిక మాసోత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన

వివరాలు 8లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి

## కొప్పుల వేణారెడ్డి

### ఆర్డీఆర్ పోరాటంతోనే పేట, తుంగతుర్తికి గోదావరి జలాలు

### కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వేణారెడ్డి

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ ః ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సూర్యాపేటమండలంలోని కాసరబాద, టేకుమట్ల, యండ్లపల్లి, రత్నపురం, కేటీ అన్నారం, ఇమాంపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మాట్లాడారు. దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పోరాటంతోనే సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో నాటి కాంగ్రెస్‌పార్టీ ఐకేపీలను ఏర్పాటు చేశాయన్నారు. తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండే విధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రతి ధాన్యం గింజను కొనుగలు చేస్తామన్నారు.గ్రేడ్-ఏ ధాన్యానికి ధర రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి, ఏపీఎం మైసయ్య, సీసీ యాదగిరి, విజయభాను, పొలగాని సైదులు, వెంకటరెడ్డి, సరిత, వసంత, యల్లమ్మ, రమేష్, కరుణాకర్‌రెడ్డి, పందిరి మల్లేష్‌గౌడ్, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి కంప్యూటర్ బహుకరణ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయానికి హుజూర్‌నగర్‌కు చెందిన యశ్విత కంప్యూటర్స్ యజమాని కణితి గోపిజ్యోతి దంపతులు రూ.25వేలు విలువ చేసే కంప్యూటర్‌ను మంగళవారం ఆలయ అధికారులకు బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణరావు, ఆలయ సిబ్బంది గోపిని స్వామివారి శేషవస్త్రంతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్‌కుమారచార్యులు,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి,రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# పత్తి రైతులకు కాపస్ కిసాన్ యాప్ పై అవగాహన

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని కిష్టాపురం, చింత్రియాల, నక్కగూడెం గ్రామాల రైతులకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కాపాస్ కిసాన్ యాప్ గురించి ఏఈవో భవన్ మంగళవారం అవగాహన కల్పించడం జరిగింది. కాపస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు తమ భూమిలో పండించిన పత్తి పంటను సిసిఐలో అమ్ముకోవాలంటే ముందుగా స్లాట్ బుక్ ఖచ్చితంగా చేసుకోవాల్సి ఉంటుందని ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్‌ఫోన్‌లోనే స్లాట్ బుక్



చేసుకోవాలన్నారు. రైతులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత మాత్రమే సిసిఐలో పత్తి అమ్ముకోవడానికి వీలుంటుందన్నారు. పత్తిని అమ్మేటప్పుడు పాటించవలసిన ఫ్యాక్ట్యూ పారా మీటర్స్ గురించి తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బీసీలలో ఏబీసిడి రాజకీయ వర్గీకరణ జరగాలి

హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః బీసీలలో విద్యా, ఉద్యోగాలలో ఏబీసీలుగా ఎలాగైతే రిజర్వేషన్లు ఉన్నాయో అలాగే బీసీలలో రాజకీయ వర్గీకరణ ఏబిసిడిలుగా చేయాలని వికలాంగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇందిరాల పిచ్చయ్య మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన కులగణన సర్వేలో బీసీలో ఆధిపత్యం చెలాయిస్తున్న ముదిరాజ్‌లు, యాదవులు, గౌడ్‌లు ,మున్నూరుకాపులు, పద్మశాలీలలు ముందంజలో ఉన్నారని వీరు భవిష్యత్తులో ఆధిపత్యం చెలాయించే రోజులు రానున్నాయని, ఇక బీసీలో ఉన్న రజకులు, మంగలి,వడ్డెర, కుమ్మరి,కమ్మరి కులాలు చట్టసభలలో అడుగు పెట్టే అవకాశం లేకుండా పోతాయి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం బీసీలకు చట్టసభలలో రాజకీయ ప్రాధాన్యత కల్పించి ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమజాతి ప్రయోజనాల కోసం 30 సంవత్సరాలుగా పోరాటం చేసి న్యాయపరంగా ఎస్సీ వర్గీకరణ సాధించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ అడుగుజాడల్లో నడుస్తూ వారిని ఆదర్శంగా తీసుకుని న్యాయపరంగా రావాల్సిన హక్కులు వాటా కోసం పోరాటం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టసభలలో ఏబిసిడిలుగా రాజకీయ వర్గీకరణ చేసి అణగారినవర్గాలకు న్యాయం చేయాలన్నారు.

# పోషణమాస అవగాహన కార్యక్రమాలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని కీతవారిగూడెం సెక్టార్‌లోని రాయిని గూడెం అంగన్‌వాడి కేంద్రం -2లో పోషణమాస అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో వెంకటలక్ష్మి, ఏసిడిపివో శ్రీలఖితలు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వంటకాలపై స్థానిక ఉత్పత్తులు, పౌష్ఠికాహారాలు, కిచెన్‌గార్డెన్ ఏర్పాటు, కిశోర బాలికల కోసం రక్త పరీక్షలు నిర్వహించడం, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేవతి, డాక్టర్ సుష్మ పాల్గొన్నారు.

# సమగ్ర యజమాన్య పద్ధతులపై శిక్షణ




గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం నందు అటారి హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ గిరిజన కులాల ఉప ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ గిరిజన కులాలకు చెందిన రైతులకు వేరుశనగ, కూరగాయల పంటలో సమగ్ర యజమాన్య పద్ధతులపై మంగళవారం శిక్షణా ఇచ్చినట్లు కెవికె సీనియర్ శాస్త్రవేత్త నరేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కెవికె శాస్త్రవేత్తలు మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో రైతులకు రసాయనాలపై పెట్టే పెట్టుబడిని తగ్గించి నాణ్యమైన దిగుబడులను పొందాలని కోరారు.శిక్షణా కార్యక్రమంలో భాగంగా కీలక ఉత్పత్తులైన మిరప,టమాటా,వంగానరు,సొలార్ లైట్ ట్రాప్, జిగురు అట్టలు, వేపనూనె, పిపిఈ కిట్లు రైతులకు అందచేశారు.మిరప పంటలో వంగాల యొక్క లక్షణాల గురించి వివరించారు.కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు కిరణ్, అక్షిత్‌సాయి, షెడ్యూల్డ్, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై డిఎల్‌పివో విచారణ



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిధుల దుర్వినియోగం జరిగిందని వాడపల్లి నవీన్ జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదు చేయడంలో మంగళవారం నల్లగొండ జిల్లా డిఎల్‌పివో వెంకటేశ్వర్లు గ్రామంలో విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గ్రామంలో చేయని పనులు చేసినట్లుగా ఎంబీలు సృష్టించి చెక్కులు రాజీ చేశారని, ప్రజాదుర్వినియోగం జరిగినందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సంబంధిత రికార్డులను వెంటనే సీజ్‌చేసి సమగ్ర విచారణ జరపాలని లేకపోతే ఆందోళన పెద్ద ఎత్తున చేపడుతామన్నారు. విచారణ సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హజరై అధికారులకు వివరించారు. ప్రజాధనం పారదర్శకంగా వినియోగించాలనే డిమాండ్ ప్రజలు ఉభయ హస్తాలతో వ్యక్తం చేశారు.

# ఆలేరు మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా గంగదారి సుధీర్ ఎన్నిక

ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు మండల కుమ్మరి సంఘం కమిటీ ఎన్నికలు మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించబడ్డాయి.మండలంలోని అన్ని గ్రామాల కుమ్మరి వృత్తిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘ అభివృద్ధి,సభ్యుల సంక్షేమం, వృత్తిదారుల సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.అనంతరం సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గంగదారి సుధీర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జివిలికపల్లి సత్యనారాయణ,కోశాధికారిగా కోరుటూరి బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా శనిగరం హరీష్, గౌరవ అధ్యక్షుడిగా గంగదారి ఇస్తారి ఎంపికయ్యారు. సలహాదారులుగా కోరుటూరి నరసింహులు, గంగదారి సత్తయ్య, కట్కూరి రామకృష్ణ, కార్యదర్శిగా తేరాల నరసింహ,అసోసియేట్ అధ్యక్షుడిగా కోరుటూరి బాలురాజు, సహాయ కార్యదర్శులుగా గంగదారి రాజు,కట్కూరి సిద్ధులు, రాజకీయ విభాగంలో కోరుటూరి సతీష్,ఉద్యోగ విభాగంలో కందికొండ సాగర్, యువత విభాగంలో తాడూరి భాస్కర్,మీడియా విభాగంలో కోరుటూరి ఉపేందర్ లు ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, వృత్తిదారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడం, యువతకు కొత్త అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తామని తెలిపారు.అనంతరం అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి వృత్తి మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం.ఈ వృత్తి కొనసాగించడానికి,అభివృద్ధి చెందడానికి సంఘం బలంగా నిలబడుతుంది. ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటాం. వృత్తిదారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ యువతను ఈ వృత్తి వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు.ఎన్నికల్లో పాల్గొన్న సభ్యులు కొత్త కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, సంఘ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# ఆలేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పోలీసుల అవగాహన సదస్సు

ఆలేరు, మేజర్‌న్యూస్ : రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,రాచకొండ యస్.ఓ.టి.ఎల్.బి.నగర్ ఇన్‌చార్జ్ అదనపు డి.సి.పీ.యం.డి. షాకీర్ హుసేన్ సూచనలతో, రాచకొండ ఏ.హెచ్.టి.యు. ఆధ్వర్యంలో ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాచకొండ ఏ.హెచ్.టి.యు. ఎస్.ఐ. యం.డి. ఖలీల్ అహ్మద్, మహిళా ఎఎస్.ఐ.మీనా కుమారి, పీసీ భాను ప్రసాద్,ఎస్‌పీవో అరుణ,ఆలేరు ఎస్ఐ.వినయ్ మరియు ఆలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. సదస్సులో ఎస్.ఐ. యం.డి. ఖలీల్ అహ్మద్ విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికత్వం,నిర్భంధ కార్మికత్వం,బాల్య వివాహాలు,బాలికలపై లైంగిక వేధింపులు,మానవ అక్రమ రవాణా,సైబర్ నేరాలు,అవయవాల అక్రమ మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే మహిళలు, బాలికల భద్రత కోసం T-Safe యాప్ వినియోగం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల ప్రమాదాలు, అలాగే కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష అధినియమం, భారతీయ సాక్ష్యా అధినియమం పై వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఉపయోగించగల హెల్ప్‌లైన్ నంబర్లను కూడా వివరించారు. ప్రస్తుతం అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్ 112 అందుబాటులో ఉందని,ఇది వేగంగా, సమర్థవంతంగా స్పందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల,ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సురిగి నరసింహ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మునుగోడు మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కోరే యాదగిరి, అడ్వకేట్ భూపాల్ పాల్గొన్నారు.

# 11వ వార్డులో దుర్వాసనతో విద్యార్థుల అవస్థలు

## – పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 11 వ వార్డులో హైస్కూల్ రోడ్డు సమీపంలో రహదారి పక్కన కుళ్లిన వ్యర్ధ పదార్ధాలతో, వేస్టేజ్ కవర్లతో వారంరోజుల పాటు గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రం చేయకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారిపై నుండి హైస్కూల్ వెళ్లే దారిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. హైస్కూల్‌కు వెళ్లేదారిలో డివైడర్ కట్టి నీళ్లు ఎక్కడ వెళ్లకుండా చేయడం జరిగింది. మోరీలు తీయకుండా కొన్ని సంవత్సరాలుగా అలానే ఉండి తీయకపోవడం దుర్గంధపు వాసన రోడ్డుపైకి రావడంతో కాలనీ వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చికెన్, మటన్ సెంటర్లు పెట్టి దాని దుర్గంధపు వాసన విద్యార్థులు ముక్కులు మూసుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. వాహనాలు వెళ్లాలంటే బురదమయంగా ఉన్నది. జాతీయ రహదారికి హైస్కూల్‌కు 300 గజాల దూరంలో ఉన్నది. గ్రామపంచాయతీకి, ఎంపిడివోకు, ఎంపివో ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకుండా కాలం వృథా చేస్తున్నారు. రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో జాతీయ రహదారిపై వాహనాలు మళ్లాలంటే ఇబ్బందికరంగా ఉన్నది. గ్రామపంచాయతీ రోడ్డు గ్రామపంచాయతీ అధికారులు దీన్ని పట్టించుకోకుండా ఎక్కడెక్కడో అన్ని వార్డులలో పనిచేస్తున్నారు కానీ 11వ వార్డు వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని తక్షణమే చేస్తే ఎన్నికలకు ఇబ్బంది జరగకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# హోటల్స్ యజమానులు పరిసరాలను పరిశుభ్రత పాటించాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలో గల హోటల్స్, దాబా యజమానులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మేనేజర్ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో గల హోటల్స్, దాబాల యందు ఆహార పదార్ధాలను పరిశీలించారు. న్యూ పంజాబీ ధాబా నందు ఆహార పదార్థాలు పరిశుభ్రంగా లేకపోవడం పట్ల రూ.2వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.



# బుద్ధవనంలో ఘనంగా దమ్మ విజయ వేడుకలు

## – బౌద్ధం మతం కాదు జీవన విధానాన్ని తెలిపే దమ్మ మార్గం

## – ప్రొఫెసర్ మహేష్ దియోకర్





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ః బౌద్ధం ఒక మతం కాదని అది ఒక జీవన విధానం తెలిపే ఒక దర్మమార్గమని పూణే యూనివర్సీటి ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ దియోకర్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఉన్న బుద్ధవనంలో దమ్మ విజయ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలోని బుద్ద పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించినతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్ఞానజ్యోతిని వెలిగించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మహేష్ దియోకర్ మాట్లాడుతూ బుద్ధుని ధర్మచక్ర పరివర్తన సారాంశాన్ని వివరిస్తూ అశోకుడు అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజును విజయ దమ్మ విజయంగా చెప్పబడుతుందన్నారు. ఇదే రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుద్ధుని బోధనలకు అమితంగా ఆకర్షితులై బౌద్ధాన్ని స్వీకరించారన్నారు. బౌద్ధ దమ్మముతో సమత మమత సహోదర తత్వం విరాసిల్లిందన్నారు. ఆనాడు పాలిభాషలో అనేక దమ్మ శాసనాలను ప్రపంచ నలుమూలల అశోకచక్రవర్తి విస్తరింపజేసి ప్రపంచం అంతట ద్మ లిపి శాసనాల రూపంలో బుద్ధద మ్మ సారాంశాన్ని వ్యాప్తి చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసమానతలను రూపుమాపడానికి మనిషిలో ప్రేమ, కరుణలనుచ సద్ధర్మాన్ని సాధించడానికి, సమానత్వాన్ని కలిగించడం కోసం బుద్ధ దమ్మమే మార్గమని చాటడన్నారు. ఇలాంటి మహాత్ములు స్వీకరించిన సర్ధర్మాన్ని ముందుకు తీసుకపోవాల్సిన అవసరం ఉందన్నారు. వీటన్నంటికి బుద్ధవనం కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. బుద్ధ వనంలోని బుద్ధుని బోధనలు తెలియజేసేలా ఒక విద్యాకేంద్రం ఏర్పాటు చేయాలని బుద్ధనం ప్రత్యేక అధికారి లక్ష్మయ్యకు సూచించారు. అనంతరం ఎంజీ యూనివర్సీటి వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ బుద్ధవనం తెలంగాణకు ల్యాండ్ మార్కుగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రశాంతతకు, దమ్మానికి, జ్ఞానానికి, ప్రేరణకు మారుపేరుగా బుద్ధవనం నిలుస్తుందన్నారు. బుద్ధిస్ట్ స్టడీస్‌లో సర్టిఫికేషన్ విద్యను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా బుద్ధుని బోధనలు, బుద్ధుని దమ్మసారం బుద్ధవనం కేంద్రంగా ప్రచారం జరగాలని రాబోయే 10 నుండి 15 సంవత్సరాలలో బుద్ధవనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. బుద్ధవనంలో విద్యాకేంద్రానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో బుద్దవనంలో బౌద్ధ అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానమని బౌద్ధ దమ్మ ఆవశ్యకతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ద ధమ్మం తెలంగాణలో ఎలా ప్రవేశించిందో వివరించారు. బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి జరుగుతుందని ఇప్పటికే డిజిటిల్ మ్యూజియాన్ని ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో మహాత్మజ్యోతిరావుపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవి, బుద్ధవనం ఎగ్జిక్యూటీవ్ అధికారి శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, నల్లగొండ జిల్లా టూరిజం అధికారి శివాజీ, బుద్ధవనం ఆర్ట్స్, ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ సుందర్‌రావు,బౌద్ధ అభిమానులు, బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అస్తవ్యస్థంగా మారిన పారిశుద్ధ్యం

పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించకుండా నిర్లక్ష్యం వహిస్తుండటంతో గ్రామశివార్లలో ప్లాస్టిక్ కవర్లతో చెత్త దర్శనమిస్తోంది. అంతేకాకుండా గ్రామాల్లో రోడ్ల వెంబడి చెత్తాచెదారం పేరుకపోయింది.దీంతో పంచాయతీలలో అభివృద్ధి ప్రభుత్వం లక్షలు ఖర్చు పెట్టిన కానీ ఉపయోగం లేదని పలువురు అభిప్రాయ పడు తున్నారు.అయితే గ్రామపంచాయతీల్లో ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. దీంలో భాగంగా ప్రతి జీపీలో ఎన్‌ఆర్‌జీఎస్ పథకం ద్వారా ప్రతి గ్రామంలో రూ.2.50 లక్షల నిధులతో డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాలు చేపట్టింది.దీని ద్వారా షెడ్డు నిర్మించి గ్రామాల నుండి సేకరించిన తడి,పొడి చెత్తలను వేరుచేసి సేంద్రీయ ఎరువులను తయారు చేయాలని సూచించింది. ఇక్కడ తయారు చేసిన కంపోస్టు ఎరువులను నర్సరీల్లో, గ్రామంలోని రైతులకు విక్రయించాల్సి ఉంది. వచ్చే ఆదాయాన్ని ఆయా గ్రామపంచాయతీలు సమకూర్చుకోవాలని ప్రభుత్వం సూచించింది. కానీ ఆ మేరకు గ్రామాల్లో చెత్త సేకరణ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం లేదు. గ్రామాల్లో చెత్తను వేరుచేసి ఎరువును తయారు చేసే ప్రక్రియ చేపట్టడం లేదు. అంతేకాకుండా కొన్ని చోట్ల డంపింగ్ యార్డుల్లో పడేసిన చెత్తను కాల్చివేస్తున్నారు. దీంతో పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది.

***మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో...***

మండ లంలోని 22 గ్రామపంచాయతీల్లో సెగ్రిగేషన్ షెడ్లు, డంపింగ్ యార్డుల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50 లక్షల చొప్పున కేటాయించి పనులు పూర్తిచేసింది. కానీ వాటి నిర్వహణ లోపం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని చోట్ల డంపింగ్ యార్డు,సెగ్రిగేషన్ షెడ్లలో కంపచెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి అధ్వాన్నంగా తయారయ్యాయి. అయితే ఆయా షెడ్లలో తప్పనిసరిగా టాయిలెట్లు నిర్మించి వాటికి తలుపులు బిగించడం మరిచారు. అంతే కాకుండా వాటిల్లో నీటి సౌకర్యం కూడా కల్పించలేదు. వీటిల్లో సేంద్రీయ ఎరువులు తయారు చేయకపోవడంతో అలంకార ప్రాయంగానే మారాయి. మండలంలోని గ్రామాల్లో చెత్త రీసైక్లింగ్ ఎక్కడ కూడా జరగడం లేదు. ఇది ఇలా ఉండగా ఏ గ్రామంలో చూసిన మురుగు కాల్వ పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. మురుగునీరు చేరడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చెత్తాచెదారంతో నిండిపోయి మురుగుకాల్వలు దోమలకు నిలయంగా మారాయని గ్రామస్తులు వాపోతున్నారు. దీనితో తోడు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పట్టణాల్లో నివాసం ఉంటూ చుట్టపు చూపుగా పంచాయతీలకు వచ్చి వెళ్తున్న కారణంగా చిన్నపాటి అవసరం వచ్చిన సౌకర్యాల కల్పన కోసమైన కార్యదర్శుల కోసం వ్యయా ప్రయాసలకు కోర్చి ఎంపిడివో కార్యాలయానికి రావాల్సిన వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాన్ని నిర్మూలించేందుకు పర్యవేక్షించాల్సిన అధికారులు సమీక్షలకే పరిమితం అవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పారిశుద్ధ్య నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పిహెచ్‌సిలో సిపిఆర్‌పై వైద్య సిబ్బందికి అవగాహన



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రజల ప్రాణాలను కాపాడే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మంగళవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యా. దికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ సిపిఆర్ అనేది గుండె ఆగిపోయిన వ్యక్తికి తక్షణం ప్రాణరక్షణ చర్య చేయడానికి ఉపయోగించే పద్దతిని,గుండెదడ ఆగిపోవడం,శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఛాతీపై ఒత్తిడి, కృత్రిమశ్వాస ఇచ్చి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ఒక వ్యక్తికి గుండెదడ ఆగినప్పుడు మొదటి కొన్ని లక్షణాలు అత్యంత కీలకమని ఆ సమయంలో సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం రెండుమూడు రెట్లు పెరుగు తుందన్నారు.ప్రతి ఒక్కరు ప్రాథమిక నైపుణ్యం నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి నూర్జహాన్‌భేగం, నర్సింగ్ అధికారులు రత్నమేరీ, శివకుమార్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనవాస్, మహిళా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

15-10-2025 బుధవారం

# ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలి

## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





చివ్వేంల, మేజర్‌న్యూస్ : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరపాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వట్టి ఖమ్మం పహడ్, సూర్యనాయక్ తండ, మున్యనాయక్ తండ, వాల్య తండ, రోళ్ల బండ తండ, ఐలాపురం, గుర్రం తండ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి అసౌకార్యం కలగకుండా తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంట వేసి రవాణా చేయాలన్నారు. రైతులు తేమ శాతం వచ్చేట్లు అరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కనీస మద్దతు ధర కింటాకి ఏ గ్రేడ్ రూ,2389,బి గ్రేడ్ రూ.2369 పొందాలని తెలియజేచేశారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వహకుల పైన ఉందన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద మంచి నీళ్ళు రైతులకు కుర్చీలు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎపియం వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరవత్ వీరన్న, నాయక్, ఆర్ ఐ లు శ్రీనివాస్, శ్రావణి, మాజీ జడ్పీటీసీ చింతమల్ల రమేష్, మాజీ ఎంపీటీసీ వాసుదేవురావ్, సోమిరెడ్డి, నరేష్ రెడ్డి, సీసీలు చంద్‌నాయక్, సైదులు, బోడపట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నాఖాబంది నిర్వహణ

## ఎస్ఐ నాగరాజు

నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశానుసారం జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలను, సరిహద్దులను మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అష్టదిగ్బంధనం చేసి పగడ్బందీగా పోలీసు నాఖాబంది నిర్వహించినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా చేసేవారి కదలికలు, అంతర్ రాష్ట్ర, అంతర్జిల్లా నేరస్తుల కదలికలను గుర్తించి నివారించడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని బిక్కుమళ్ళ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ నాఖానంది కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం సబ్సిడీ పై ఇచ్చే విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్
- ప్రతి రైతు కపాస్ యాప్ ద్వారా పత్తి పంటను అమ్ముకోవాలి
- జాతీయ నూనె గింజల పథకంలో భాగంగా 100 శాతం సబ్సిడీ పై రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న జాతీయ నూనె గింజల పథకంలో భాగంగా 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను రైతు ఉత్పత్తి దారుల సంఘాల (ఎఫ్‌పిఓ) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే వాడి, సమయానికి పంటల పద్ధతులను అనుసరించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పంటల మార్పిడి పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పంట బీమా వంటి పథకాల ద్వారా రైతులు లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి రైతు తలుపు తట్టి అవగాహన కల్పించేలా పనిచేయాలని ఆయన సూచించారు. రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను అవలంబించి ఖర్చులను తగ్గించుకోవాలని, లాభాలను పెంచుకోవాలని తెలిపారు. రైతుల పండించిన పత్తి పంటను ఇంటి దగ్గర కాపాస్ యాప్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకొని అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయక వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మాదగోని నరసింహ గౌడ్, పాలకూరి యాదగిరి గౌడ్, టెక్నికల్ ఏఈఓ మల్లేష్, షేక్ వాయిద్, నికిల్, ఎఫ్‌పిఓ సీఈఓ కర్నాటి రాంబాబు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


# సూర్య కథనానికి స్పందన

- మ్యాన్ హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదం

కథనంపై స్పందించిన పంచాయతీ అధికారులు

- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





మునుగోడు, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం పక్కన బొడ్రాయి ముందు ఉన్న పూర్తిగా మూత లేని మ్యాన్ హోల్‌తో ప్రమాదం పొంచి ఉన్నదని స్థానికులు ఆరోపిపంచారు. దీంతో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని స్థానికులు వాపోవారు. ఇట్టి విషయంపై గత నెలలో మ్యాన్ హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదం కథనాన్ని సూర్య దినపత్రికలో ప్రచురితం అయింది. స్పందించిన మండల పంచాయతీ అధికారులు తన సిబ్బంది చే మ్యాన్ హోల్ పై మూతను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మండల పంచాయతీ అధికారులకు, సూర్య దినపత్రికకు, సూర్య మండల ప్రతినిధిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నానబెట్టిన చిరుధాన్యాలతో పౌష్టికాహారం

## ఐసిడిఎస్ ఏసీడిపిఓ దేప వెంకటమ్మ



మునుగోడు, మేజర్‌న్యూస్ : నాన బెట్టిన చిరుధాన్యాలతో పౌష్టికా హారం లభిస్తుందని ఏసీడిపిఓ దేప వెంకటమ్మ అన్నారు. మం గళవారం మునుగోడు గ్రామ పంచాయతీ, ఇప్పర్తి గ్రామంలో సంఘ బంధం సమావేశంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిధిగా హాజరై పోషక విలువల గురించి వివరించారు. చిరుధాన్యాలతో సమతుల్యాహరము అయిన ఐరన్, ప్రోటిన్స్, విటమిన్స్ మినరలస్ ఆకు కూరలు నుండి వచ్చి పోషకవిలువల గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లల అఘాహిత్యలా గురించి ప్లాసిక్ వాడకాల గురించి తెలిపారు. అనంతరం ఐసిపిఎస్ నుండి రాము మాట్లాడుతూ బాల్యా వివాహు గురించి మిషన్ వాత్సల్యలం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు మెడబోయిన శివేష, మిరియాల నాగమణి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఉపాధ్యాయులు శ్రీనివాసు, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, శంకరమ్మ, సి.హెచ్.లక్ష్మి, పి.పద్మ, ఎం.వినోద, మహిళా సంఘం అధ్యక్షులు మహేశ్వరి, గ్రామ కార్యదర్శి లింగస్వామి, సీసీ వసంత, విఏవోలు శ్రీనివాసులు, తులసి, సూజాలు, సౌందర్య రుక్మిని తదితరులు పాల్గొన్నారు.

# జాన్ డియర్ ట్రాక్టర్ వినియోగం వల్ల రైతులకు అధిక లాభాలు

## టెరిటరీ మేనేజర్ నటేష్



వలిగొండ, మేజర్‌న్యూస్ : వ్యవసాయం లో జాయర్ ట్రాక్టర్ వినియోగం వల్ల రైతు లు అధిక లాభాలను పొందవచ్చు అని జాన్ డియర్ ట్రాక్టర్ టెరిటరీ మేనేజర్ నటేష్ అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో జాన్ డియర్ ట్రాక్టర్ గురించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా 5045 జిపి ట్రాక్టర్ లాం చింగ్ ప్రోగ్రాం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మొట్టమొదటగా పవర్ స్టీరింగ్ ట్రాక్టర్ కేవలం జన్డియర్ తోనే మొదలైందని, అంతేకాకుండా రైతులకు అధునాతన సాంకేతికతతో మెరుగైన ఫలితాలను అందిస్తూ జన్డియర్ ట్రాక్టర్ అత్యద్భుత ఫలితాలను రైతులకు అందిస్తుం దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టాక్టికల్ మేనేజర్ ఆయుషి, సేల్స్ ఆఫీసర్ అజయ్, డిమాన్స్టేటర్ శివాజీ, వివిసి ట్రాక్టర్స్ జనరల్ మేనేజర్ ప్రజాపతి, వలిగొం డ బ్రాంచ్ మేనేజర్ పల్లెర్ల మహేష్, టెక్నీషియన్స్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# టపాసుల దుకాణాలకు ఎన్‌ఓసీ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి : కమిషనర్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారు ఎన్‌ఓసీ, ట్రేడ్‌లైసెన్స్‌లు తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ హన్మంతరెడ్డి మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ నుంచి నో అబ్ జెక్షన్ సర్టిఫికెట్ , ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు యజమాని ఆధార్ కార్డును సమర్పించాలన్నారు. లేని యెడల మున్సిపల్ యాక్టు 2019, ట్రేడ్ లైసెన్స్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మిర్యాలగూడలో బీసీల రాస్తారోకో

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఎదుట రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయి. బీసీలపై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటున్నారే తప్ప బీసీలకు రాజ్యాంగపరంగా దక్కవలసినటువంటి రిజర్వేషన్లకు ఏ రాజకీయ పార్టీ కూడా ముందుకు రాకపోవడం బాధాకరం బీసీలకు మద్దతుగా ప్రతి రాజకీయ పార్టీ ఉద్యమానికి సిద్ధం కాకపోతే ప్రతి రాజకీయ పార్టీ కార్యాలయం ఎదుట బీసీలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు కుల సంఘాలు ఉద్యమానికి ముందుకు రావాలని ఆయన కోరారు. జరిగే బీసీల ఉద్యమంతోనే భవిష్యత్తు రాజకీయాలు ఉంటాయి కాబట్టి బీసీ లందరూ సంఘటితంగా ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజ్యం ఏలుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్, జట్కా నాగేశ్వర రావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, వీరస్వామి, శంకర్, శ్యామ్, సురేష్, ఉపేందర్, నవీన్, సిద్ధం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కి వినతి పత్రం

### - బిజెపి పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు బంటు గిరి, కొంగరి వెంకటరమణ





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లై ఓవర్ కింద అండర్ పాస్ రోడ్డులో ఫ్లవర్ కింద గుంతలు ఏర్పడి ప్రతిక్షణం ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన సంబంధిత గుంతలు వెంటనే శాశ్వత మరమ్మతులు చేసి ప్రజల ఇక్కట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూల రాజిరెడ్డి, నక్క రవి, మేడి నవీన్, అశోక్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధన సమితికి మద్దతు



చిట్యాల, మేజర్‌న్యూస్ : అన్ని రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు బీసి పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బీసి రిజర్వేషన్ సాధన సమితికి 'సిక్లీగర్ రిజర్వేషన్ పోరాట సమితి' వ్యవస్థాపక అధ్యక్ష సాధకులు సర్దార్ బహదూర్ సింగ్ సిక్లీగర్ మద్దతు తెలిపారు. బీసి సమాజం అభివృద్ధి కొరకు బీసిలందరు పార్టీలకు అతీతంగా ఏకమై సమైక్యతతో ఐక్యమత్యంగా బీసి రిజర్వేషన్ సాధన సమితి వేదికపై కలిసిమెలిసి పోరాడి 42 శాతం రిజర్వేషన్ సాధించితే బీసిలకు స్వర్ణయుగమేనని భవిషత్తులో బీసి రాజ్య పాలనయే సాగుతుందని తెలిపారు.

# వైన్ షాపులను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలి

### గోడకొండ్ల గ్రామస్తులు పలువురు అధికారులకు వినతి పత్రాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఇళ్ల మధ్యల వైన్ షాపులు ఉండడం వలన ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గోడ కొండ్ల గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం గ్రామస్తులు, మహిళలు బయటకు వెళ్దామంటే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కలుగజేసుకొని ఊరికి దూరంగా వైన్ షాపులు ఏర్పాటు చేయాలని వారు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. నల్గొండ కలెక్టర్ ఆఫీసులో డిపిఓ వెంకయ్య, నాంపల్లి ఎక్సైజ్ ఆఫీసులో, చింతపల్లి మండల ప్రజా పరిషత్ ఆఫీసులో ఎంపీడీవో సుజాతకు, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తికి వినతి పత్రాలు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో శేఖర్ రెడ్డి, యాదవ రెడ్డి, కాశగోని యాదయ్య, అజీమ్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# వైన్ షాపులను పరిశీలించిన ఎంపీడీవో సుజాత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని ఇండ్ల మధ్యలో ఉన్న వైన్ షాపులను తక్షణమే బయటకు పంపియాలని ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు నిన్న సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీడీవో సుజాత గోడకొండ్ల గ్రామంలోని ఇండ్ల మధ్యలో ఉన్న వైన్ షాపులను పరిశీలించారు. పై అధికారులకు సమాచారం ఇస్తామని వారు తెలిపారు. గోడకొండ్ల గ్రామ పంచాయతీ సెక్రెటరీ మురళీమోహన్, గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు. దీనికి తక్షణమే పరిష్కరించాలని మహిళలు కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ తాము సాయంత్రమైతే ఇంటి నుంచి బయటికి రాలేకపోతున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.




# ఆరోగ్య సిబ్బంది తప్పక సమయపాలన పాటించాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్





నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆరోగ్య సిబ్బంది అందరూ తప్పక సమయపాలన పాటించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించి అనంతరం రికార్డ్సను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన వైద్య సదుపాయాలను సిబ్బంది అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించినప్పుడే ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరియైన ఆరోగ్య సేవలు అందించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లిఖిత్, సిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్.ఎస్.చిన్ని, హెచ్ఎస్ ప్రియాంక, ఎన్ఓ శిరీష, ఎంఎల్‌హెచ్‌పిలు దీపిక, మనీషా, సుమాంజలి, ఫార్మసిస్ట్ అనూహ్య, ఎల్.టి ఉషారాణి, హెచ్.ఏ.ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను మంగళవారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకులను రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలదీసి అడిగే సమయం ఆసన్నమైందని ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు చూడి లింగారెడ్డి, గాడుదుల రజిత లింగరాజు యాదవ్, జక్కి పరమేష్, కప్పల రామ్మూర్తి, వస్త్రం నాయక్, వెంకన్న, మధు, హనుమంత్, వెంకటేశ్వర్లు, మహేష్, విద్యాసాగర్, విజయకుమార్, నాగు నాయక్, వీరుయాదవ్, లింగయ్య, శ్రీశైలం, సత్యనారాయణ రెడ్డి,యాదగిరి, సతీష్, మల్లయ్య, కోటేష్, రవి, గణేష్, అశోక్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆరూరు, తుర్కపల్లి, వేములకొండ, వెంకటాపురం, గుర్నాథ్‌పల్లి పలు గ్రామాలలో సోమవారం ఉదయం కురిసిన అకాల వర్షాల వల్ల మార్కెట్‌లో వడ్లు కొట్టుక పోయి పంట నీటిలోమునిగి పంట చేతికొచ్చే సమయానికి ఈ అకాల వర్షాలు రావడంతో రైతులు కష్టపడిన ఫలితం దక్కకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాకుండా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి కోరారు.

### కార్మికుల హక్కుల పోరాట సంఘం ప్రథమ

# మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 17న జరుగు కార్మిక హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు పోస్టర్‌ను ఆ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కల్లెం ప్రసాద్‌తో పాటు నాయకులు మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కల్లెం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టలను రద్దుచేసి నాలుగు లేబర్‌లు తీసుకురావడం వల్ల దేశ వ్యాప్తంగా 44 కోట్లమంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల జీవితాలు ప్రమాదంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మనుస్మృతి పోలిన మోదీ కొత్త కోడ్ ల వల్ల కార్మికులు బిచ్చగాళ్లుగా మారుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ రాష్ట్ర నాయకులు సంగిశెట్టి క్రిష్టాఫర్, ఎర్ర జాన్సన్ బాకారం లవణ్య, ఒగ్గిరాల సుజ్జి, కొండపురం శ్రీనివాస్, వలమల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని జాన్‌పహడ్ రోడ్డుగల ధాన్యం కమిషన్ కార్యాలయం నందు ఈ నెల 13వ తేదీన రాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రవీందర్ తమ సిబ్బం దితో కలిసి దాడులు నిర్వహించి అందర్ బాహర్ ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.20,940లు,రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ఎంపిడివో సోమసుందర్ అధ్యక్షతన సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయి అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో సోమసువందర్‌రెడ్డి సమాచార హక్కు చట్టం యొక్క వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పేదవిద్యార్థులకు దివీస్ పరిశ్రమ అండ

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవిద్యార్ధులకు దివీస్ పరిశ్రమచే నోటు పుస్తకాలు, బ్యాగుల ఉచిత పంపిణీ చేయడం గర్వకారమని




పూరపాలిక కమిషనర్ గుత్త వెంకట్రాం రెడ్డి కొనియాడారు. మంగళవారం దివీస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో మండలంలోని 60ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలలో చదివే 7630మంది విద్యార్థులకు 70 లక్షల వ్యయంతో నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల ప్రధానోపాద్యయులతో సమావేశం ఏర్పాటు చేసి సమావేశానికి ముఖ్య అతిథులుగా పురపాలిక కమిషనర్ గుత్త వెంకట్రాం రెడ్డి, మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావు హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లేక్స్ ప్రధానోపాద్యాయులు కే శివ కుమార్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దివీస్ ప్రతినిధులు బి కిషోర్ కుమార్, బి గోపి, ఎస్ సాయి కృష్ణ , జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెరుగుదల రైతులకు మేలు

### – ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః భూగర్భ జలాల పెరుగుదల రైతులకు మేలు చేకూరుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పేర్కొన్నారు. ఆకాల వర్షాలు కురవడం చేత తంగడపల్లి చెరువు 13 ఎళ్ళ తర్వాత అలుగు పోసిన సందర్భంగా కట్ట మీద ఉన్న మైసమ్మ అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. తంగడపల్లి చెరువు నిండడంతొ నియోజక వర్గ వ్యాప్తాంగా రైతులకి మేలు చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె అచ్చయ్య, కె వెంకటయ్య, బి వెంకటేశం ఆర్ స్వామి, బి బుచ్చయ్య ఎస్ యాదయ్య, పి రాజేష్, ఈ వెంకటేష్, బి లింగస్వామి, యు సురేష్ పాల్గోన్నారు.

# అన్నధాతకు వరం ధన దాన్య కృషి యోజన పథకం

### – భాజపా కిసాన్ మోర్చా మండల కమిటి అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ప్రారంభించిన ధన ధాన్య కృషి యోజన పథకం అన్నధాతకు వరం అని భాజపా కిసాన్ మోర్చా మండల కమిటి అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 1.7 కోట్ల రైతుల లబ్దికోసం 6ఎళ్ళ పాటు ఏట 24వేల కోట్ల సాయం. ఈ పథ కం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పద్దతులు విత్తనాల నాణ్యత మేరుగుదల నీటి పారుదల సదుపాయాల విస్తరణ పంటల విలువల ఆదారిత ప్రాసెసింగ్ యూనిట్లు మార్కెట్ అనుసందానంతో ఆర్ధిక సాయం అందించబడుతుందని అన్నారు. ఋణ సౌకర్యాల కల్పన, నీటిపారుదల వ్యవస్థల విస్తరణ, వ్యవసాయ ఉత్పత్తి ఉత్పాదకత అభివృద్ధి కేంద్ర రాష్ట్ర పథకాల సమన్వయం నిల్వ ప్రాసెసింగ్ సదుపాయాల అభివృద్ధి పంటల వైవిధ్వీకరణ, సుస్థిర వ్యవసాయ పద్దతుల ప్రోత్సాహం పెంపోందించే విధంగా రైతులకు మేలు కోరిన ప్రధానమంత్రికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలపారు.

# హోమియోపతి డిస్పెన్సరీస్ పెంచాలి

### – డాక్టర్ చినుకని శివ ప్రసాద్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః ప్రజలల్లో అత్యంత ఆదరణ పోందుతున్న హోమియో పతి వైద్యవిధానాన్ని దృష్టిలొ ఉంచుకోని రాష్ట్రంలోని ప్రతిమండలంలో హోమియో పతి డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకి వైద్యం అందుబాటులొ ఉంటుందని ప్రధానంగా వృద్ధులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### – భాజపా నాయకులు తంగెళ్ళ వెంకటేష్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భాజపా నాయకులు తంగెళ్ళ వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధి మందోల్లగూడెంలొ వర్షాలతో దెబ్బతిన్న పంటపోలాలను భాజపా నాయకులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం 20వేలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు నెట్టు అంజయ్య పరకాల జగదీష్ , యాట సత్తయ్య, పగ్గిళ్ళ అంజిరెడ్డి రైతులు యాదయ్య, గోరయ్య, నర్సింహ, స్వామి తదితరులు పాల్గోన్నారు.

# దొంతి కుటుంబాన్ని పర మర్శించిన ఎమ్మేల్యే రాజ్ గోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః నర్సంపేట నియోజకవర్గ ఎమ్మేల్యే దోంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మునుగోడు ఎమ్మేల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంగళవారం హన్మకోండలో దోంతి నివాసానికి వెళ్లి కాంతమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు అనంతరం కుటుంబాన్ని పరమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్, సుర్వి నర్సింహ, అంతటి బాలరాజు, కోయ్యడ సైదులు అర్ధ వెంకట్ రెడ్డి, పెద్దగోని రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి

**- బాలికల సంరక్షణ ఎంతో అవసరం**

**- జనంపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు**

**- హాజరైన ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి**



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బాలికల అన్ని రంగాలలో ముందుండాలని, సంరక్షణ ఎంతో అవసరమని మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి లోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్ధులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకి మొత్తం 460 విద్యార్డులు హాజరైనారు. హాజరైన విద్యార్థులకి బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పొక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కల్పించారు. అనంతరం విద్యార్ధులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువుతో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ వద్ద వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలి

**జల్లెల పెంటయ్య**



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట -కొమ్మాయిగూడెం అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం వచ్చినప్పుడు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం స్థానిక రైల్వే స్టేషన్లో ఎస్.ఎస్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ ముందు చూపు ప్రణాళిక లేకుండా నిర్మించడంతో వర్షం పడిన ప్రతీసారి ప్రయాణాలు స్తంభించిపోతున్నాయని, నిత్యం వందలాది వాహనాలు హైదరాబాద్ వెళ్ళడానికి ఈ రహదారే ప్రధానంగా ఉందని, వర్షపు నీరు రావడంతో నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పాడాల్సి వస్తుందని తెలిపారు. వెంటనే రైల్వే అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించి నీటిని తొలగించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర కాటమయ్య, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం, శానగొండ రాము, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం పాల్గొన్నారు.

## ఘనంగా పూస బాలకిషన్ పుట్టినరోజు వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇంద్రపాలనగరం గ్రామ మాజీ సర్పంచ్ పూస బాలకృషన్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్లో కేకులు కట్ చేసి కార్యకర్తలకు పార్టీ అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని గరిక గార్డెన్స్‌లో కార్యకర్తలకు అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్‌ల తోపాటు గ్రామానికి చెందిన అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## తోపుడుబండ్ల డబ్బా కోట్ల వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం**

**సిఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**




చండూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తోపుడు బండ్లు డబ్బా కోట్లను తొలగించాలని ఇచ్చిన నోటీసు ఉపసంహరించుకోవాలని అదేవిధంగా వర్కర్లపై సమస్యలు పరిష్కరించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ఏ.మల్లేశంకు అందజేశారు. చండూర్ మున్సిపల్ కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా తోపుడుబండ్లు డబ్బా కోట్లు పెట్టుకొని సుమారు 100 మంది కార్మిక కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణం పేరుతో మున్సిపల్ అధికారులు కార్మికులకు నోటీసులు ఇచ్చి వెళ్లిపోవాలని అనడం అన్యాయమని అన్నారు. కుటుంబాలకు పుట్పాత్ వ్యాపారమే జీవనాధారం అని అలాంటి వారి పొట్ట మీద కొట్టకుండా ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి ఆటంకం లేకుండా తమ వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని అన్నారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో లాగే మా వ్యాపారాలు కూడా కొనసాగించాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, చిరు వ్యాపారులకు ఇచ్చే రుణాలు ఇప్పిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం తీసుకున్న కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా మీ వ్యాపారాలు మీరు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ్, సీనియర్ నాయకులు మోగదాల వెంకటేశం, తోపుడు బండ్లు, డబ్బా కోట్ల వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరిగి యాదయ్య, గంట యాదగిరి, దేవయ్య, వాజిద్, నరసింహ, జక్కలి నాగరాజు, వాణి, మండలి వెంకటేశం, జహంగీర్, అంజమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ ద్వారా పాఠశాల నాయకుడు ఎన్నిక



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఎలికట్టే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల నాయకుడును మంగళవారం మాక్ పోలింగ్ ద్వారా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల్లో మొత్తం 54 ఓట్లు పోలవ్వగా అక్షిత కు 27 ఓట్లు రామ్ చరణ్ కి 19 ఓట్లు పల్లవికి పోలయ్యాయి ఈ ఎన్నికల్లో అక్షిత విజయం సాధించి పాఠశాల నాయకుడిగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయులు రాంభూపాల్, పి.వెంకన్న, రామ్మోహన్, డి.వెంకన్న, దుర్గయ్య, పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష బీమా యోజన పథకం పై అత్యవసర సమావేశం








మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని పట్టణంలోని ప్రతి ఒక్కరి తోటి మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఎన్రోల్మెంట్ చేయించాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఏడాదికి ప్రీమియం 20 రూపాయలు మాత్రమే చెల్లించాలని అన్నారు. దీనికి 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వాళ్లందరూ కూడా దీనికి అర్హులు అని అన్నారు. ప్రమాదవశాత్తు రెండు చేతులు రెండు పాదాలను ఉపయోగించలేకపోవడం లేదా ఒక కన్ను చూపు పోవడం లేదా ఒక చేయి లేదా ఒక పాదం ఉపయోగించలేకపోవడం మరియు బీమా పాక్షిక వైకల్యంపై అయితే ఒక చేయలేదు ఒక పాదం ఉపయోగించలేక పోయినట్లైతే వీరికి అర్హత కల్పిస్తామని అన్నారు. కుటుంబంలో ఎవరికైనా ప్రమాదవశాత్తు మరణం సంబంధించినట్లయితే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి ఈ స్కీమును ప్రతి ఒక్కళ్ళు ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా జూన్ ఒకటో తారీకు నుండి మే 31 వరకు ఈ బీమా కవర్ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద అమెజాన్, మీ షో, మీ జొమోటో, ఫ్లిప్కార్ట్ తదితర షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్నటువంటి సేల్స్ మెన్స్ కూడా అర్హులే అని తెలియజేశారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో సభ్యులను చేర్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి యూనియన్ బ్యాంకు అధికారి నవీన్, మెప్మా టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర్ణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేధ్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## యాదగిరిగుట్టలో కార్తిక మాసోత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన

### ఈవో జి. రవి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం మంగళవారం కార్తీకమాసం సందర్భంగా నిర్వహించు ఏర్పాట్ల గురించి ఈవో జి.రవి సమక్షంలో శాఖాధిపతుల సమావేశం నిర్వహించడం అయినది. ఈనెల 22 నుంచి నవంబర్ 20 తేది వరకు కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావలసిందిగా ఇంజనీర్ విభాగం, సానిటేషన్, వ్రత మండపము, రిసెప్షన్, గోదాం, పరిపాలన, భద్రత సిబ్బంది, పాతగుట్ట ప్రసాద విక్రయం, ప్రచార శాఖ, లీజేస్, ఆన్లైన్ విభాగములవారాలను పలు సూచనలు జారీ చేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగినది. దేవస్థానము నందు ప్రతినిత్యం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు ప్రతిరోజు నాలుగు బ్యాచుల చొప్పున నిర్వహించబడుచున్నందున కార్తీకమాసం సందర్భంగా ఈనెల 22 నుండి నవంబర్ 20 తేదీ వరకు భక్తుల సౌకర్యార్థం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు ఆరు బ్యాచులుగా కొండ కింద వ్రత మండపం ఆవరణలో గల ఆల్ ఒకటి, రెండు లో రొటేషన్ పద్ధతిన ఈ ప్రకారం వ్రతములు జరిపించుటకు నిర్ణయించడం అయినది. ఈనెల 22వ తేదీ రోజున ఉదయం ఏడు గంటల నుండి 8 గంటల వరకు మొదటి బ్యాచ్, రెండో బ్యాచ్ 9 గంటలకు, మూడో బ్యాచ్ 11 గంటలకు, మధ్యాహ్నం ఒంటిగంటకు నాలుగో బ్యాచ్, ఐదవ బ్యాచ్ మూడు గంటలకు, ఆరవ బ్యాచ్ ఐదు గంటలకు జరుపబడును. నవంబర్ 5వ తేదీ బుధవారం రోజు కార్తీక శుద్ధ పూర్ణిమ రోజున ఉదయము 5: 00 నుండి సాయంత్రం 7 గంటల వరకు 8 బ్యాచ్ల చొప్పున జరుపబడును. అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీ లక్ష్మసింహస్వామి వారి దేవాలయం పాతగుట్ట నందు ప్రస్తుతము ప్రతిరోజు మూడు బ్యాచులుగా అదనంగా ఒక బ్యాచ్ నిర్వహించబడును. ఉదయము 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నాలుగు బ్యాచులు నిర్వహించబడును. కార్తీక పూర్ణిమ సందర్భంగా పాత గుట్ట నందు నవంబర్ 5వ తేదీ రోజు 6 బ్యాచ్లుగా నిర్వహించబడును. ఉదయము 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడును.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మర్రిగూడ , మేజర్‌న్యూస్ : పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి వచ్చేనెల 14వ తారీకు వరకు మండల వ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు ఆ శాఖ వైద్యులు సురేందర్, యమునా ఒక ప్రకటనలో తెలిపారు. రెండు క్లస్టర్లకు సంబంధించిన క్రింది స్థాయి సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి టీకాలు వేసున్నారు. ఈ మేరకు పశువైద్య సేవలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు అందుబాటులో ఉంటాయని రైతులు సహకరించాలని వారు కోరారు.

## శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వకు

# భీంరెడ్డి నరసింహ రెడ్డి పేరు పెట్టాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్ రెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టి తుంగతుర్తి సూర్యాపేట ప్రాంతాలకు నీరు అందిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలమై రైతులు సంతోషంతో వ్యవసాయాన్ని కొనసాగిస్తారని స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి తాను ఎంపీగా ఉన్న సందర్భంలో అనేకసార్లు పార్లమెంటులో తన వాయిస్‌ని వినిపించడం జరిగింది. అదే కాకుండా వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగింది. అందుకే శ్రీరామ్‌సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని దానికి నాయకత్వం వహించిన భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యంల పేర్లు పెట్టాలని కమ్యూనిస్టు పార్టీలు ఆ నాటి ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగిందని, కానీ నేడు తుంగతుర్తిలో జరిగిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులు దామోదర్ రెడ్డి పేరు పెట్టాలనడం దురదృష్టకరమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కందాళ శంకర్ రెడ్డి విమర్శించారు. సిపిఎం పార్టీకి, తుంగతుర్తి ప్రాంతంలో ఉన్న వామపక్షాలకు దామోదర్ రెడ్డి మీద కానీ, వారి కుటుంబ పై గానీ ఎలాంటి వ్యతిరేకత లేదని ఈరోజు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎలాంటి గౌరవం ఇచ్చిన సిపిఎం పార్టీ వ్యతిరేకించదని తెలిపారు. కానీ గోదావరి జలాలను ఎస్సారెస్పీ రెండవ దశ పూర్తి చేస్తే ఈ రైతాంగం పంటలను పండించుకుని సంతృప్తిగా ఉంటారని వామపక్షాల డిమాండ్ల చేత గత ప్రభుత్వాలు తెలుగుదేశం పార్టీలో గాని, కాంగ్రెస్ పార్టీలో గాని ఈ కాలువను నిర్మించి ఇక్కడ రైతాంగానికి నీరు అందించడం జరుగిందని దీనికి ప్రధానమైన కారణం వామపక్షాలు ఆనాడు ఉన్న సిపిఎం పార్టీ అగ్ర నాయకులు, ఈ ప్రాంత వాసులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట్ నరసింహ రెడ్డి, మల్లు స్వరాజ్యం, సారంపల్లి మల్లారెడ్డి ఇలాంటి మహనీయులు రైతుల కోసం ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం ఎన్నో ధర్నాలు చేశారని, ప్రభుత్వం లేని కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వాళ్ళ ధ్యేయం ఈ రెండవ ఎస్సారెస్పీ కాలువ నిర్మాణం పూర్తి చేయాలనేది. ఈరోజు ఎస్సారెస్పీ ఫేస్ 2ను ఆర్డిఆర్‌గా నామకరణ చేయడం సమంజసం కాదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మహనీయుల త్యాగాలను అవమానపరచకూడదని అన్నారు. దామోదర్ రెడ్డి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ రుద్రమ చెరువును రిజర్వాయర్ చేసి దాని పేరు ఆర్‌డిఆర్‌గా పెడితే మేము సంతోష పడతామని వామపక్షాలుగా డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిరసన తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి,జటంగి లింగయ్య, కూసు వెంకన్న, పులుసు జనార్దన్, మున్నా లింగయ్య,కూసు రామచంద్రు, బొజ్జ మల్లయ్య, సామ వెంకట్ రెడ్డి, తోట్ల శేఖర్, తోట్ల హరీష్,బాణాల విజయ్, కృష్ణ రెడ్డి,జటంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు స్లాట్ బుకింగ్‌పై అవగాహన కల్పించాలి : కలెక్టర్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో కనీస మద్దతు ధర, పత్తి నాణ్యత ప్రమాణాలు, కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన నిమిత్తం గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్లాట్ బుక్ చేసుకునే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత ఏఈవోలు రైతులకు యాప్‌పై తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని కొనుగోలు కేంద్రాలకు సరిపడా ఎక్విప్మెంట్ (పరికరాలు) సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డీఏవో శ్రీధర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఎ.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెటిల్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలోని ఆంజనేయ రెసిడెన్స్ వద్ద ఉన్న అవుట్ డోర్ షటిల్ కోర్టులో మంగళవారం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి యూసఫ్, మహేశ్వర్ రెడ్డి, ద్వితీయ బహుమతి స్వామి జానీలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతినెల ఇంకొకసారి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తామని క్రీడాకారుల స్నేహభావాన్ని పెంపొందించేందుకు ప్రతినెల షటిల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శేఖర్, సురేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మోదుగు వీరారెడ్డి, నరేందర్, కుర్రి అచ్చయ్య, అశోక్ గౌడ్, వేమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంలో అత్యాధునిక లైటింగ్ సిస్టం ప్రారంభం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో గల ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల కొరకు ఆధునిక టెక్నాలజీతో సొసైటీ నిధులు మూడున్నర లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ నుక్రీడల్లో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఏటుకూరి రామారావు, పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు మంగళవారం ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా కోదాడలో దాతల సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు ఎంతగానో కృషి చేశామని, క్రీడాకారులు ఇట్టి స్టేడియంలో శిక్షణ పొంది క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, బీసీ మెంబర్స్ సురేష్ రెడ్డి, శ్రీధర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన డిజిపిని మంత్రిని కలిసిన ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపి శివధర్ రెడ్డిని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమట రెడ్డి వెంకట్ రెడ్డిని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ పైళ్ల మల్లారెడ్డి వారి కుమారుడు పైళ్ల సాకేత్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.